# కౌశల్ 2019 క్విజ్ పోటీ విధానం

- క్విజ్ పోటీ కోసం **ఒక టీంకు ముగ్గురు** విద్యార్థులు (**8,9,10 వ తరగతుల** నుంచి ఒక్కొక్క విద్యార్థి) టీం గా రావాలి.
- ఒక **స్కూల్ నుంచి ఒక టీం కంటే ఎక్కువమంది** ఆసక్తి చూపితే ఆ స్కూల్ కు BVM నుండి వచ్చే [PASSWORD PROTECTED] **ప్రశ్నాపత్రం** (20 ప్రశ్నలతో) సహాయంతో **స్క్రీనింగ్ టెస్ట్** నిర్వహించి ఒకటి టీం ను ఎంపిక చేయాలి.
- ఈ ప్రశ్నాపత్రం ను **నవంబర్ 20** వ తేదీన BVM website www.bvmap.org నుండి డౌన్లోడ్ చేసుకోవచ్చు.
- **నవంబర్ 30 వ తేదీన జరిగే జిల్లాస్థాయి క్విజ్** పోటీలకు పాఠశాల **టీచర్ కోఆర్డినేటర్లు** క్విజ్ జరిగే స్థలాలకు విద్యార్థులను తీసుకొని రావాలి.
- **ఈ స్థలం వివరాలు** ఈమెయిల్ / SMS / వాట్సాప్ / BVM website ల ద్వారా తెలియజేయబడును.
- **జిల్లా స్థాయి**లో జరిగే **క్విజ్** పోటీ **మూడు దశల**లో జరుగుతుంది.

1) **మొదటి దశ**లో లో వడపోత పరీక్ష (SCREENING TEST)– 30 ప్రశ్నలు ఉంటాయి.
పైన చెప్పిన **వ్రాతపరీక్ష లో** ప్రతిభ ఆధారంగా **మొదటి 36 టీం**లను ఎంపిక చేయడం జరుగుతుంది.

2) **ప్రిలిమినరీ క్విజ్:**

- ఎంపిక చేసిన **36 టీమ్ లను** లాటరీ పద్ధతిలో లో ఒక్కొక్క క్విజ్ జరిగే **రూమ్ లో 6 టీమ్** ల చొప్పున **ఆరు గదులలో**కి పంపడం జరుగుతుంది.
- ఆరు గదుల్లో **ఒకేసారి క్విజ్ (ప్రిలిమినరీ)** నిర్వహించడం జరుగుతుంది.
- ఈ క్విజ్ లో **పది రౌండ్లు** ఉంటాయి.
- పది రౌండ్లు అనంతరం **ప్రతి రూమ్ లోనూ గెలుపొందిన** టీంలను **ఫైనల్ క్విజ్** కోసం పిలవడం జరుగుతుంది.

(పైన వివరించిన క్విజ్ ప్రశ్నలను **ప్రొజెక్టర్ ఉపయోగించి** అడగడం జరుగుతుంది. **ఒక్కో ప్రశ్నకు కు 50 సెకండ్లు** సమయం ఇస్తారు. చివరి నాలుగు రౌండ్లు లో ప్రశ్నలకు **40 seconds** చొప్పున సమయం ఉంటుంది.
**ప్రశ్న చదవడానికి ఇరవై సెకన్లు**, అది పూర్తికాగానే ప్రశ్న క్రింద నాలుగు ఆప్షన్లు కనపడతాయి ఈ **మిగతా సమయం** లో **సమాధానం చెప్పాలి.**)

3) **ఫైనల్ quiz:**

- ప్రిలిమినరీ క్విజ్ లో 6 గదుల నుండి గెలుపొంది వచ్చిన **6 టీమ్ లకు పైన చెప్పిన పద్ధతిలోనే మరల పది రౌండ్లు** క్విజ్ జరుగుతుంది.
- ఈ క్విజ్ లో గెలుపొందిన **మొదటి మూడు టీమ్ లకు నగదు బహుమతి** అందజేయడం జరుగుతుంది.
- **మొదటి, రెండవ స్థానాలు** పొందిన టీంలకు **రాష్ట్రస్థాయి క్విజ్** లో పాల్గొనే **అర్హత** ఉంటుంది.

- **క్విజ్** లో పాల్గొనే **విద్యార్థులు** అందరూ తప్పనిసరిగా **స్కూల్ ఐడి కార్డ్** / ఆధార్ కార్డ్ లేదా మరేదైనా **గుర్తింపు కార్డు** తప్పనిసరి గా వెంట తెచ్చుకోవాలి.

**★పై అన్ని స్థాయిలలో క్విజ్ మాస్టర్ లేదా నిర్వహణ అధికారుల నిర్ణయమే తుది నిర్ణయం.★**